

# "ఎవలమ్మా?"

శ్రీవారు సినిమా కెళ్ళాలన్నారు — మగవాళ్లు. ఇష్టం ఉన్నా లేకున్నా బయలుదేరక తప్పదు. రానంటే సవా లక్ష ప్రశ్నలు, శతకోటి సందేహాలు. కారణం ఏది చెప్పినా ఆయన గారికి సబబుగా తోచదు. చూసేవాళ్ళకు తమది అనుకూల దాంపత్యం, కాని అనుభవించేవాళ్ళకు...ఖర్మ. ఇప్పు డేసను

నానిగాడికి స్నానం చేయించి బట్ట లేసింది అనూరాధ. అప్పుడే అయిదు గంటలైంది. ఆయన రావడానికి ఇంకా అరగంట పైనుంది. వేసుకున్న బట్టలే బాగున్నాయి. ముఖం కడుక్కుని, ఇంత పౌడరు కొట్టుకుంటే సరిపోతుంది. కాని ఆయన అలా ఒప్పుకోరు. మధ్యాహ్నం ఆయన వెళుతూ చెప్పిన నీలంరంగు

చీర, దానిమీదికి మ్యాచింగ్ జాకెట్టు వేసుకోవాలి. అరంగుళం మందాన స్నో, దానిపైన పౌడర్ రాయాలి. అంత మాత్రమయితే ఫరవాలేదు. మళ్ళీ లిప్‌స్టిక్ ఒకటి. పైన చెప్పిన వేవీ తన కిష్టంలేదు. కానీ తన ఇష్టాయిష్టా లతో పనిలేదు. తనొక జీవమున్న బొమ్మ. ఈ షోకంతా చేసుకుని

అదేపనిగా చూడగూడదు. వాళ్ళెవరో చూసినా తనకే చీవాట్లు. ఎందు కొచ్చిన షోకు? ఎందుకొచ్చిన చీవాట్లు?

సూట్‌కేసులో అడుగునున్న నైలెక్స్ చీర తీసింది. నానిగాడు ప్రక్కనే ఉన్నాడు.

సి. రంగ

"అమ్మా, ఈ బొమ్మ ఎవరిదే?" బాబు చేతిలో ఫోటో లాక్కుని చూసింది.

"ఇది నీకెలా దొరికింది?" ఆశ్చర్యంగా బాబు నడిగింది.

"నీవు చీర తీస్తుంటే కింద పడింది." ముద్దు ముద్దుగా అన్నాడు బాబు. వెంటనే ఫోటో తీసి పెట్టెలో దాచేసింది.

"ఎవరిదో చెప్పమ్మా." మళ్ళీ అడిగాడు బాబు.


"ఎవరిదైతే నీ కెందుకు పోరా." విసుక్కుంది.

"నాన్నదా !" పసి మనసుకు సందేహాలొస్తే, జవాబొచ్చేదాకా వదలరు.

"వెధవ అరా..ఆ. ఫో ఆడుకోటానికి."

బాబు 'చెప్పమ్మా' అంటూ ఏడుపు లంకించుకున్నాడు. విరాగా చీర అవతల పడేసి, బాబును ఒళ్ళోకి తీసుకుంది. ఏమని చెబుతుంది? ఆ ఫోటో ఎవరిదని బాబుకు చెబితే త్రివంగానే ఉంది.


# బ్రిటానియా పాల బిస్కట్



## పెరిగే పాపాయిలకు రుచివంతమైన తోడు!




రుచికరమైన, పుష్టికరమైన
బ్రిటానియా గ్లాక్సో బిస్కట్లు

బ్రిటానియా

బ్రిటానియా బిస్కట్లు అత్యుత్తమమైనవి

లింటాస్-BBC GLX 36-203 TL

వాడి కన్నుల్లో నవ్వుతుంది ! విపరీతంగా పడుతుండగా తను దాచుకున్న ఒకే ఒక జ్ఞాపక చిహ్నం బాబు కంట పడుతుంది.

ఆయన కంటపడితే ! గుండె దడ దడలాడింది.

“చెప్పమ్మా.” బాబుది మంకుపట్టు.

ఎలా చెప్పాలి ?...తన గుండెల్లో రావణాసురుడి కాష్టంలా అహర్నిశలు రగులుతూ పోయే తన గాథను బాబుకెలా చెబితే అర్థమవుతుంది ?

బాబును గట్టిగా గుండెకు హత్తుకుంది. గతం గుర్తుకొచ్చింది.

* * *

అనూరాధ పార్కుకు వచ్చి అప్పుడే పదిహేను నిమిషాలయింది. రంగనాథ్ అయిదుకే వస్తానన్నాడు. ఎంతకూ రాడేం ! పదిహేను నిముషాలు పదహైదు యుగాలనిపించింది. చూచి చూచి ఒక కార్నర్‌లో అశోకచెట్టు కింద పచ్చికలో కూర్చుంది.

“హల్లో, అనూ !” అనూరాధ ఉలిక్కిపడింది.

“అదే, ఏమిటలా ఉన్నావ్ ? పరీక్ష బాగా వ్రాశావా ?” ఎదురుగా కూర్చుంటూ అడిగాడు.

“తమ దయవలన బాగానే వ్రాశాను. ముందుగా వస్తానన్న వాడివి ఇప్పుడా రావడం.” కోపం కాని కోపంతో కొర కొరా చూచింది.

“సారీ అనూ, ఇంతకు ముందంతా నేనేగదా ముందొచ్చేవాణ్ని. లేటయిపోయింది.” అనూరాధ చేతిని తన చేతిలోకి తీసుకుంటూ అన్నాడు.

అనూరాధ కళ్ళలో నీళ్ళు మిలమిల లాడాయి.

“అనూ, వెళ్ళిపోతున్నాననేగా ఆ కన్నీళ్ళు.”

“. . . . . . . .”

“పరీక్షలయిపోయాయి: వెళ్ళిపోక తప్పదు. ఎన్నాళ్ళు ? ఒక్క నెలేగా ! తర్వాత మనమెప్పుడూ విడిపోవలసిన అవసరముండదు.” కళ్ళ నీళ్ళు తుడిచాడు.

“తప్పకుండా వస్తావా ?” అమాయకంగా అడిగింది.

“నామీద నమ్మకంలేదా, అనూ, ఊరికేకాదు, పెళ్ళికొడుకు హోదాలో వస్తాను. ఈ నెలనాళ్ళు ఎలాగో ఓపిక పట్టు. మన విషయం మా నాన్నకు చెబుతాను. తాంబూలాలతో శాస్త్రోక్తంగా వస్తాము. ఇటు చూడు— ఇంకా నమ్మకం లేదా?”

రంగనాథ్ అరచేతిని తన ఎడమచేత్తో బలంగా పట్టుకుంది.

“నీమీద నమ్మకం లేకకాదు, రంగా. ఈ నెలా నిన్ను వదిలి ఎలా ఉండాలి ? త్వరగా రా, రంగా.” మళ్ళీ కళ్ళలో నీళ్ళు.

“ప్రతి వారం ఉత్తరం వ్రాస్తావా?” రంగనాథ్ అడిగాడు.

“వ్రాసి, నీ జవాబుకోసం వేయి కళ్ళతో ఎదురు చూస్తాను. ఫోటో ఇస్తానన్నావు, తెచ్చావా?” రంగనాథ్ తన ఫోటో తీసి ఇచ్చాడు. భద్రంగా పర్సులో దాచుకుంది.

భూమిని మసక చేస్తూ సూర్యుడు అస్తమించాడు. విడవలేక విడవలేక పరస్పరం విడిపోయారు.

* * *

రంగనాథ్‌ది గుంటూరు దగ్గర రామచంద్రపురం అగ్రహారం. అనూరాధది కూడా గుంటూరు జిల్లాలో మరో పల్లెటూరు. అనూరాధ తండ్రి మోతుబరి రైతు. పైగా ఆ గ్రామ సర్పంచి. ఆ చుట్టుపక్కల ఆయన కత్తికెదురులేదు. అనూరాధ అతనికి రెండో అమ్మాయి. ఒక కొడుకున్నాడు. అనూరాధను గుంటూరులో బంధువులింట్లో ఉంచి చదివించాడు. అనూరాధ అందమయింది; తెలివికలది కూడా. కాని గడుసుతనం తెలియని అమాయకురాలు.

కాలేజీలో రంగనాథ్‌తో పరిచయమయింది. రెండేళ్ళలో పరిచయం స్నేహంగా, స్నేహం ప్రేమగా మారిపోయింది. ప్రేమికులు భార్యా భర్తలు కావాలనుకున్నారు. బాసలు చేసుకున్నారు. కాలేజీలు మూశారు. ఆశా సౌధాలు నిర్మించుకొని విడిపోయారు.

● ● ●


“అమ్మా, అనూ, ఎక్కణ్ణించమ్మా ఉత్తరం ? అక్కయ్యగాని వ్రాసిందా?” సర్వమ్మగారు అప్పుడే గదిలోకొస్తూ కూతుర్ని అడిగింది.

“కాదమ్మా, స్నేహితురాలు వ్రాసింది.” అబద్ధమాడింది అనూరాధ.

“నిన్ను చూడటానికి ఎవరో వస్తున్నారటమ్మా, సాయంత్రం ఎటూ వెళ్ళకు.”

“ఏంటమ్మా సంగతేది?” తల్లి అన్న మాటలు అనూరాధకు పూర్తిగా అర్థం కాలేదు. ఒకవేళ అయినా అవి అర్థరహితంగా ఉన్నాయి.

“ఇంకా అర్థం కాలా. పెళ్ళిచూపులకొస్తున్నారే.”



రంగనాథ్ వాళ్ళేమోననుకుంది. కానీ ఇప్పుడేగా రంగనాథ్ దగ్గరనుండి ఉత్తరం వచ్చింది. ఆ విషయమేమీ వ్రాయలేదే. తనకు తెలియకుండానే వస్తున్నాడన్న మాట.

"ఎవరమ్మా?" నెమ్మదిగా అడిగింది.

"అబ్బాయి బీకంటే ఎక్కువే చదివాడట. హైదరాబాద్‌లో పనిలో ఉన్నాడట."

"హైదరాబాదా? పేరు..." కంగారుగా అడిగింది.

"పేరా...ఆనంద రావనుకుంటాను."

అనూరాధ నెత్తిన పిడుగు పడింది. రంగనాథ్ కాదన్నమాట. అయినా, తనకు తెలియకుండా ఈ పెళ్ళి చూపు లేమిటి! కోపంతోపాటు ఆశ్చర్య పోయింది.

"వద్దమ్మా. ఈ పెళ్ళి చూపులు వద్దని నాన్నకు చెప్పు." లోలోపల కోపంగా ఉన్నా, పైకిమాత్రం నెమ్మదిగానే అంది.

సర్వమ్మ ఆశ్చర్యపోయింది.

"చదవేస్తే ఉన్న మతి పోయిందట. పెళ్ళి చూపులు లేకుండా పెళ్ళిలా చేస్తారే. ఆ చెప్పేదేదో మీ నాన్నకు నువ్వే చెప్పు."

"నా న్నెక్కడున్నారు?" అంటూ బయలుదేరింది. అనూరాధ వెంట తల్లి కూడా వెళ్ళింది.

సుబ్బారాయుడు చుట్ట తాగుతూ ఏవో కాగితాల్ని దీర్ఘంగా పరిశీలిస్తున్నాడు.

గదిలోకి వెళ్ళాలంటే గుండె దడదడ లాడింది. కాళ్ళు వణికాయి. ఆగి తల్లివెంట మెల్లగా వెళ్ళింది.

"అమ్మాయి మీకోసం వచ్చింది."

సుబ్బారాయుడు తలెత్తాడు, గుబురు మీసాల్లోంచి చిన్నగా నవ్వి.

"రామ్మా" అని ఆప్యాయంగా పిలిచాడు.

తమాయించుకొని ఉంది కాని, అడుగు కూడా ముందుకు వెయ్యలేదు.

"చెప్పు, తల్లీ, ఏం కావాలి?" అడిగాడు.

"........"

"పెళ్ళిచూపులు వద్దట" సర్వమ్మగారు చెప్పింది.

"అదేం? మంచి సంబంధమమ్మా. అబ్బాయి బి. ఇ. చదివి హైదరాబాద్‌లో ఉద్యోగం చేస్తున్నాడు. బోలెడు ఆస్తి. ఒక్కడే కొడుకు."

"అదికాదు, నాన్నా." మెల్లిగా గొంతు విప్పింది. కానీ తరువాత ఎలా చెప్పాలో తెలీక అలాగే నిలబడింది.

"చెప్పమ్మా." దగ్గరగా వస్తూ అడిగాడు.

ఎలా చెప్పాలో తెలియకుండా ఉంది. ప్రేమించానని తండ్రితో ముఖాముఖి చెప్పాలంటే చచ్చేంత సిగ్గుగాను, భయంగాను ఉంది: చెప్పకుంటే సమయం మించిపోతుంది. సాయంత్రమే పెళ్ళిచూపులు.

"నేను...నేను... మరొకర్ని ప్రేమించాను." ఆ రెండు ముక్కలు చెప్పడానికి ప్రాణం పోయినంత పనయింది.

అనూరాధ ముఖంలోకి సాలోచనగా చూచాడు.

తేలిగ్గా నవ్వి అడిగాడు:

"ఎవరో చెప్పమ్మా."

పేరు చెప్పింది.

"ఏ ఊరు?"

ఊరు చెప్పింది.

"రామచంద్రపురంలో నాకు తెలియం దెవరమ్మా. వాళ్ళ నాన్నగారి పేరు తెలుసా?"

"లక్ష్మయ్యగారు."

"ఇంటిపేరు ?" ఆత్రతగా అడిగాడు.

"భూపతి."

"అసంభవం." ఆయన అరుపుకి సర్వమ్మగారు, అనూరాధ ఇద్దరూ ఒకేసారి ఉలిక్కిపడ్డారు.

"రామచంద్రపురం అగ్రహారం భూపతి లక్ష్మయ్య కొడుకు నా కల్లుడా. విన్నావటే?" భార్య నుద్దేశించి అన్నాడు.

"వాడెవడో తెలుసా. మీ అమ్మకు బాగా తెలుసు. వాడు నాకు బద్ధ శత్రువు. వాడి కొడుకు నిన్ను ప్రేమించాడంటే ఇందులో ఏదో మోసముంది. అసంభవం. ఈ పెళ్ళి జరగదు." ఇంతకుముందు ఎంతో ఆప్యాయంగా అడిగినదానికి, ఇప్పుడు దాదాపు అరిచి నట్లు చెప్పినదానికి పోలికే లేదు. అనూరాధ ఈ హఠాత్పంఘటనకు భయపడిపోయింది. అక్కడికీ ధైర్యం కూడ గట్టుకొని అంది:

"రంగనాథ్ చాలా మంచివాడు, నాన్నా."

"నోర్ముయ్. వాడు నీకు మంచివాడా. వాడి అబ్బను ఎక్కడికక్కడ త్రొక్కుతూ వచ్చినా, వాడి పొగరణగలేదు. చింత చచ్చినా పులుసు చావలేదు. ఇంకా నా మీద కక్ష సాధిద్దామనుకుంటున్నాడు. వాడు నిన్ను ప్రేమించలేదు. నా మీద పగ తీర్చుకోడానికిదో కుట్ర. నిన్ను చూస్తూ చూస్తూ పులినోటికందించను." అనూరాధ భయపడిపోయింది. ఏడ్చేసింది.

సుబ్బారాయుడు ఇంకా రుద్రుడయ్యాడు.

"నువ్వు ఎంత ఏడ్చినా నిన్ను వాడి కివ్వను. నీవు పుట్టకముందు మా మధ్య వైరం పుట్టింది. అది నీతోపాటే పెరుగుతూ వచ్చింది. ఇది నా ప్రతిష్ఠకు సంబంధించిన విషయం. ఇప్పటికే ఆలస్యమయింది. ఇక ఆలస్యం చేసేందుకు ఎంతమాత్రం వీల్లేదు. సాయంత్రం చూపు. తర్వాత పెళ్ళి తప్పక జరుగుతాయి. అమ్మాయిని తీసుకెళ్ళు." సుబ్బారాయుడు గద్దించాడు. సర్వమ్మ మారు మాట్లాడకుండా అనూరాధను ఇవతలికి తీసుకొచ్చింది.

పెళ్ళిచూపులు జరిగిపోయాయి. పేరుకు చూపులే కాని, తనుమాత్రం పెళ్ళికొడుకును చూడలేదు. అనూరాధ ఒడ్డున పడ్డ చేపలా గిలగిల లాడింది. తండ్రి నెదిరించే సాహసం లేదు. ఎదిరించినా ప్రయోజనం ఉండదు. వెంటనే రంగనాథ్‌కు ఉత్తరం వ్రాసింది. ఆ ఉత్తరాన్ని తనింకా మర్చిపోలేదు. ఈ రోజు వ్రాసినట్టే తనకు బాగా గుర్తుంది.

రంగా,

వివరంగా వ్రాయలేను. నా పెళ్ళి నిశ్చయమైపోయింది. ఈ రోజునుండి పదోనాడే ముహూర్తం. పరిస్థితుల నెదిరించలేని భీరువును. ఆశలన్నీ నీమీదే ఉంచుకున్నాను. నీ చేతుల మీదుగా నిర్మించిన ఆశాసౌధం కూలిపోదన్న నమ్మకంతో నీకు వ్రాస్తున్నాను. నీవు లేని జీవితం నాకనవసరం. నిన్ను తప్ప భర్తగా మరెవర్నీ ఊహించలేను. పెద్ద వాళ్ళతో ఇక ప్రమేయం లేదు. వెంటనే రా. నీవు వస్తే చాలు, నీవు నా కగుపిస్తే చాలు నీవెంట నరకానికి రావడానికి కూడా సిద్ధంగా ఉన్నాను. నీ రాకకోసం చకోరంలా ఎదురు చూస్తాను. నన్ను అన్యాయం చేయవనే నమ్మకంతో వ్రాస్తున్నాను. ఆ నమ్మకంతోనే బ్రతుకుతున్నాను.

నీ,

—అను.

ఒకటి, రెండు, మూడు.... పది రోజులు గడిచి పోయాయి. అనూరాధను ఆనందరావు కిచ్చి చేశారు.

* * *

రంగనాథ్ ఎందుకు రాలేదో అనూరాధకు ఇప్పటికీ అర్థం కాని విషయం.

చావాలనుకుంది. చావలేక పోయింది. మరవాలనుకుంది. మరువలేక పోయింది. మార్చాలనుకుంది. మారలేక పోయింది. మనసొక చోట, మనువొక చోట. ఆదర్శవాదిని, సంస్కారవంతుణ్ణి అనుకునే భర్తతో కాపరం చేస్తూ సంవత్సరం తిరక్కుండానే బాబును కన్నది.

' "పూర్వాశ్రమంలో నీ కో ప్రియుడున్నాడని నా కింత వరకూ చెప్పలేదే?" అని సోకాల్డ్ సొసైటీ మాన్ ఆనందరావు ఒక రోజు తేలిగ్గా అని క్రూరంగా నవ్వేసరికి అనూరాధ . నిరుత్తరురాలయింది.

నిజం చెప్పాలనుకుంది. కాని ఎవన్ని అనుకున్నా ఆ క్షణం భర్త అనుమానంతో, అవహేళనతో అయిదేళ్ళు కాలగర్భంలో కలిసిపోయాయి.

* * *

"ఇంకా రెడీ కాలేదన్న మాట."

భర్త మాటలకి ఉలికిపడింది. గతాన్ని గుర్తు చేసుకుంటూ ఆయన వచ్చిందే గమనించలేదు.

"అవున్లే, నాతో రావాలని నీ కుంటేగా" వెటకారంగా అన్నాడు.

"ఇప్పుడేవస్తాను" బాత్‌రూమ్‌లోకి పరుగులాంటి నడకతో వెళ్ళి అయిదు నిముషాలలో రెడీ అయి వచ్చింది. చీర, రవిక ఆయన చెప్పినవే కట్టుకుంది. కాని లిప్‌స్టిక్ మాత్రం వేసుకోలేదు.

"ఏ అవతారం బాగున్నట్టుంది." పతివ్రతగా మాట్లాడ్డం చిత్రించాడు.

'అలా అయినా బాగుందిలే' అని మనసులో అనుకొని బయలుదేరింది.

* * *

రామకృష్ణా థియేటర్ ముందు జనం విపరీతంగా ఉన్నారు. కారు పార్కు చేయడం కూడా చాలా కష్టమయింది. ముందుగానే టిక్కెట్లు రిజర్వు చేయించాడు ఆనందరావు. ముగ్గురు కారు దిగి కారిడార్లోకి వచ్చారు. సినిమా మొదలవడానికి ఇంకా టైముంది.

'ఇప్పుడే వస్తా'నని ప్రక్కకుపోయింది అనూరాధ. ఆనందరావుకు మిత్రుడెవరో కనిపిస్తే బాతాఖానీలోకి దిగాడు. బాబు వింతగా అటూ, ఇటూ చూస్తూ, ఆనందరావు చేయి వదిలేశాడు.

ఇంతలో ఎవడో ఉన్నట్లుండి బాబును అమాంతం రెండు చేతుల్లోకి ఎత్తుకున్నాడు. బాబు ఉక్కిరిబిక్కిరయిపోయాడు. వాడి మాసిన బట్టలు, గద్దగూడులాంటి తల, గుబురు మీసాలు, గడ్డం చూచి బాబు 'కెవ్వు' మన్నాడు.

నెత్తిన బలమైన దెబ్బ పడేసరికి బాబును వదిలేశాడు.

మిగతా 52 వ పేజీలో

# "ఎవలమ్మా?"



32 వ పేజీ తరువాయి

"ఎవడ్రా, రాస్కెల్, నువ్వు?" చొక్కా పట్టుకొని ఆ చెంపా ఈ చెంపా వాయించేశాడు ఆనందరావు.

"నాటీజ్ ది మాటర్" అంటూ హడావిడిగా ఇద్దరు పోలీసులతో లక్కడికి వచ్చాడు డ్యూటీలో ఉన్న ఎస్ ఇన్‌స్పెక్టర్

"వీడెవడో నా బాబుని ఎత్తుకు వెళ్ళాలని ప్రయత్నించాడు." అక్కడున్న వాళ్ళంతా ఆనందరావుకు మద్దతిచ్చారు.

"పిచ్చివాడేమో, పాపం." ఒక ముసలాయన సానుభూతి చూపించబోయాడు.

"అలాంటిదేం కాదు. అరెస్టు చేయండి వీణ్ణి" ఇన్‌స్పెక్టర్ ఆజ్ఞ ప్రకారం వాణ్ణి అరెస్టు చేశారు.

"చూశావా, అనూ, క్షణంలో ప్రమాదం తప్పింది. మన బాబుని ఎత్తుకు పోవాలని ప్రయత్నించాడు వాడు." పోలీసుల వెంట వెళుతున్న వాణ్ణి చూపిస్తూ అప్పుడే వచ్చిన అనూరాధతో చెప్పాడు ఆనందరావు.

ముద్దాయి వెళ్ళిన వెనక్కు తిరిగాడు. వాడి చూపులకు అనూరాధ భయపడిపోయింది. బాబుని గట్టిగా గుండెలకు హత్తుకుంది.

"ఇలాంటి కేసులు చాలా జరిగాయి. కానీ దొంగ ఎవడూ దొరకలేదు. ఈ రోజు వీడు దొరికాడు. ఇక ముందు అంతా బట్టబయలవుతుంది. చాలా థ్యాంక్సండీ. మీ అడ్రసు చెబుతారా." ఆనందరావు తన అడ్రసు చెప్పాడు. ఇన్‌స్పెక్టర్ పోలీసుల సహాయంతో దొంగను తీసుకెళ్ళాడు

ఏదిగ ఉ ౖ ది. ఆనందరావు ఆఫీసు కెళ్ళాడు.

నాన్నకు 'టా, టా' చెప్పి బాబు ఇంకా గుమ్మం లోనే ఉన్నాడు.

ఒక కుర్రాడు పరుగు పరుగున వచ్చి బాబు చేతిలో ఓ కవరుంచి 'మీ అమ్మ కివ్వ' మని వచ్చినంత పరుగుతో వెళ్ళిపోయాడు. బాబు కేమీ అర్థం కాలేదు. లోపలికి తీసుకెళ్ళి కవరు అమ్మ కిచ్చాడు.

అనూరాధ కవరు అటూ ఇటూ త్రిప్పి చూసింది. సీల్ చేసి ఉంది. పంపినవారి పేరు లేదు.

"ఎవరిదా?" అనుమానంగా అడిగింది

"పిలిచి ఇవ్వమన్నాడమ్మా."

కవరు విప్పింది. పరిచయమున్న ఉత్తరం.

ప్రియమైన అనూరాధకు,

ఎన్నోసార్లు నీకు అనుకున్నా రాస్తున్నా. ఒకనాటి నీ రంగుని. ఈనాడు ఎవరికీ కాని వాడిని ఏమీ చేసుకున్నా.

ఆనాడు నన్ను పోలీసులు తీసుకెళుతుంటే నేనెంత సంతోషించానో తెలుసా! నన్ను అరెస్టు చేశారన్న వార్త విని ఆ ముదేళ్ళుగా నేను చేస్తున్న అన్వేషణ ఫలించింది. నిన్ను, నీ భర్తను, బాబును కళ్ళారా చూశాను. అయిదేళ్ళనాడు నీవు పరాయి సొమ్ముగా పోయావు. ఆనాటినుంచి ఈనాటి వరకు నా కెవరూ లేరు.

నీవు చివరిసారిగా వ్రాసిన ఉత్తరం వచ్చింది. కానీ ఇంటర్వ్యూ అనే మిషతో విధి నన్నప్పుడు దూరంగా తీసుకెళ్ళింది. ఆనాడు నేను ఇంటర్వ్యూకు వెళ్ళకుండా ఉంటే ఈనాడు మన చరిత్ర ఇంకో విధంగా ఉండేది. తిరిగి వచ్చేసరికి నీ ఉత్తరం నా టేబిలు మీద ఉంది. చూశాను. నాలుగంటలే వ్యవధి ఉంది. పరుగు పరుగున మీ ఊరి కొచ్చాను. కానీ అంతా అయిపోయింది. మీ ఇద్దరూ అగ్నిహోత్రం చుట్టూ ప్రదక్షిణ చేస్తున్నారు. కాళ్ళక్రింద భూమి కదిలించింది. మిన్ను విరిగి మీద పడ్డట్టయింది. కళ్ళు తిరిగాయి. పొటాపొటీని మీరు ప్రదక్షిణం చేస్తున్న అగ్నిహోత్రంలో నేనే ఆహుతి అవుదామనుకున్నాను.

చావాలనుకున్నాను. కానీ చావలేక పోయాను. ఎందుకో తెలుసా? నిన్ను మరోసారి చూసి, నే నెందుకు రాలేక పోయానో చెప్పి, నా దురదృష్టాన్ని నీ ముందుంచి, ఒక్కసారి ఒక్కసారి ఆశీర్వదించాలని నీ అడ్రసు దొరుకుతుందనే ఆశతో మళ్ళీ మీఊరువెళ్ళాను. కానీ నీ అడ్రసు తెలియలేదు. అప్పటి నుండి ఇప్పటి వరకూ ఎక్కడున్నదీ, ఎలా ఉన్నదీ నాకేమీ తెలియదు. మా వాళ్ళు నేను చనిపోయాననే అనుకొని ఉంటారు. నిజమే, నేను అయిదేళ్ళ క్రితమే చనిపోయాను.

సినిమా హాల్ ముందు నీవు, నీ భర్త, బాబు కారు దిగుతుండగా చూశాను. వెంటనే నిన్ను గుర్తించాను. పరుగు పరుగున నీ కాళ్ళ ముందు పడదామని వచ్చాను. కాని వివేకం వెన్ను తట్టింది. ఆగిపోయాను. నీ వటు వెళ్ళావు. నీవు వెళ్ళిందాకా నిన్ను చూస్తూ నన్నార్పడం కూడా మరచిపోయాను. బాబు ఒంటరిగా ఉన్నాడు. బాబులో నిన్ను చూశాను. నిగ్రహించుకోలేక పోయాను. బాబు భయపడి 'కెవ్వు' మన్నాడు. తర్వాత నీకు తెలుసు.

నీవు వచ్చావు. నీ పేరు విని చివరిసారిగా చూద్దామని వెనక్కి తిరిగాను. అప్పుడు నీ కళ్ళలో కనిపించిన భయం నా కింకా గుర్తుంది. నీవు నన్ను గుర్తించలేదు. నిజమే, ఇప్పుడు నన్ను మా అమ్మ చూసినా 'ఎవడ్రా నీవు' అనే అంటుంది.

తర్వాత జైల్లో పెట్టారు, కొట్టారు, నానాహింస పెట్టారు. దేనికీ నేనౌననలేదు, కాదనలేదు. నీ ముఠా ఎక్కడ–అన్నారు. నాకు నవ్వొచ్చింది. శిక్ష వేశారు. అనుభవించాను. నిన్ననే విడుదల చేశారు.

నిన్ను చూశాను. నాకు చాలా సంతోషంగా ఉంది. నిన్ను పోగొట్టుకున్న నాడే నా బాట ముళ్ళబాటయి పోయింది. నీ బాట పూలబాట కావాలనే నా కోరిక. అన్ని విధాల నీకు తగిన భర్త, పండంటి బాబు— నీవు చాలా అదృష్టవంతురాలివి, అనూరాధా. నీ అదృష్టాన్ని కళ్ళారా చూడాలని, నా కథ నీకు చెప్పాలని, మరోసారి నిన్ను వేయేళ్ళు సుఖంగా ఉండమని ఆశీర్వదించాలని — ఇందుకే నే నింకా బ్రతికున్నాను.


జైల్లోనుంచి విడుదల చేశారు. నే ననుకున్న బాధ్యతల నుండి కూడా నన్ను నేను విడుదల చేసుకున్నాను నే నెక్కడున్నా, లేకున్నా, నా ఆత్మ కోరేది నీ సుఖాన్నే. నన్ను గురించి బాధపడకు. నేనెంత అదృష్టవంతుణ్ణి. చివరిసారిగా నిన్ను చూడగలిగాను.

నీవు నూరేళ్ళు పిల్లా పాపలతో నిత్య వసంతంలా ఉండాలని ఆశీర్వదిస్తున్నాను.

ఇట్లు,
—రంగనాథ్.

అనూరాధ చేతిలో ఉత్తరం గాలికి రెపరెపలాడింది. అలాగే చూస్తూ నిశ్చలంగా నిలబడి పోయింది అనూరాధ.

కళ్ళను చూస్తూ "ఏలమ్మా" అని అడుగుతున్నాడు బాబు.



పంపేషం!

ఫోటో:— ఎ. ఎస్. ప్రసాద్ (... )